సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది.. అందగత్తెను చూడ జాబిల్లి వచ్చిందీ..

మబ్బు పట్టె కళ్ళు తబ్బిబ్బులయ్యే ఒళ్ళు ఎవ్వరికిస్తుందో ఏమవుతుందో.. ఎవ్వరికిస్తుందో ఏమవుతుందో..

సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది.. అందగాడికి తోడు చలి గాలి రమ్మంది..

ఎల్లువయ్యే ఈడు, ఏడెక్కిపోయే వాడు, ఎన్నడు వస్తాడో ఏమిస్తాడో.. ఎన్నడు వస్తాడో ఏమిస్తాడో..

కొండ కోనా జలకాలాడే వేళ.. కొమ్మరెమ్మ చీరకట్టే వేళ..

పిందె పండై చిలకకొట్టే వేళ.. పిల్ల పాప నిదరపోయే వేళ..

కలలో కౌగిలి కన్నులు దాటాలా..

ఎదలే పొదరిల్లై వాకిలి తీయ్యాల..

ఎదటే తుమ్మెద పాట పువ్వుల బాట వెయ్యాల..

సందెపొద్దులకాడ సంపంగి నవ్విందీ.. అందగత్తెను చూడ జాబిల్లి వచ్చిందీ..

ఎల్లువయ్యే ఈడు, ఏడెక్కిపోయే వాడు, ఎన్నడు వస్తాడో ఏమిస్తాడో.. ఎన్నడు వస్తాడో ఏమిస్తాడో..

మల్లె జాజి మత్తుజల్లే వేళ.. పిల్ల గాలి జోలపాడే వేళ..

వానే వాగై వరదై పొంగే వేళ.. నేనే నీపై వలపై సాగే వేళ..

కన్నులు కొడుతుంటే ఎన్నెల పుట్టాల..

పుట్టిన ఎన్నెల్లో పుటకలు కాగాలా..

పగలే ఎన్నలగుమ్మా చీకటి గువ్వలాడాలా..

సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది.. అందగాడికి తోడు చలి గాలి రమ్మంది..

మబ్బు పట్టె కళ్ళు, తబ్బిబ్బులయ్యే ఒళ్ళు, ఎవ్వరికిస్తుందో ఏమవుతుందో.. ఎవ్వరికిస్తుందో ఏమవుతుందో..

సందెపొద్దులకాడ సంపంగి నవ్వింది.. అందగాడికి తోడు చలి గాలి రమ్మంది..

www.telugulyrics.org